PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం THURSDAY 18.09.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు : 4 pages : 4 | సంపుటి :1 || సంచిక :16 || ధర : 4.00 | ద్వాదశి

గురువారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనూరాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్మూహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ము హూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT : WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

# అవాకులు,చవాకులు

# పట్టించుకోం

**ఎవరు ఎన్ని అవాకులు, చెవాకులు పేలినా పట్టించుకోమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అడ్డంకులకు నిటారుగా నిలబడి తెలంగాణకు కావాల్సిన వాటా సాధించి ఎస్.ఎల్.బి.సిని పూర్తి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడను తరిమికొట్టి, 3.6 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గుజరాత్‌లో నర్మదా నది, యూపీలో యమునా నదిని శుద్ధి చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు అడ్డంకులు కలిగిస్తున్నారని మండిపడ్డారు.**



**తెలంగాణకు కావాల్సిన వాటా సాధించి**

**ఎస్.ఎల్.బి.సిని పూర్తి చేస్తాం**

**జీవన ప్రమాణాలు పెంచడమే మూసీ పునరుజ్జీవం**

**డ్రగ్స్ నివారణకు ప్రజల మద్దతు కావాలి..**

**పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా ఫ్యూచర్ సిటీ...**

**రాష్ట్ర అభివృద్ధిలో మాతో కలిసి రండి..**

**మేకార్తి దినపత్రి,హైదరాబాద్:**
రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి బ్రతుకుదెరువు కోసం వచ్చిన వారు మూసీ పక్కన నివసిస్తున్నారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీకి వరద వచ్చినప్పుడు కొట్టుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసి పక్కన నివాసిస్తున్న వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు మూసీ పునరుజ్జీవనం చేస్తున్నామని వివరించారు. వారికి ఉద్యోగ, ఆర్థిక అవకాశాలు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెంచడమే మూసీ పునరుజ్జీవం లక్ష్యమని పేర్కొన్నారు. మత సామరస్యానికి దిక్సూచిగా మూసీ వెంట అనేక కట్టడాలు కట్టారని తెలిపారు. మూసీ పునరుజ్జీవం చేసి తెలంగాణ వైతాళికుల విగ్రహాలు పెడతామని చెప్పారు.

డ్రగ్స్ నివారణకు ప్రజల మద్దతు కావాలి..
తెలంగాణ ప్రాంతాన్ని మత్తు మహమ్మారి గంజాయి పట్టిపీడిస్తోందని రేవంత్ తెలిపారు. మధ్య తరగతి యువత సైతం పెడధోరణి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణకు ప్రజల మద్దతు కావాలని కోరారు. కొంతమందికి ప్రభుత్వం చేసే ప్రయత్నం నచ్చకపోవచ్చు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు డ్రగ్స్‌ను గేట్ వే ఆఫ్ హైదరాబాద్‌గా మార్చారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ఈగల్ సంస్థను తీసుకువచ్చామని గుర్తు చేశారు. డ్రగ్స్, గంజాయి వెనుక ఎంత పెద్ద వారున్నా ప్రభుత్వం వదిలిపెట్టదని ఆయన హెచ్చరించారు. రాజకీయాల్లో ఉన్న వారికి ఫామ్‌హౌస్‌లు ఉండవచ్చు.. అలా అని డ్రగ్స్‌ను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని ఉద్ఘాటించారు.

పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా ఫ్యూచర్ సిటీ...
ఆనాటి ముఖ్యమంత్రులు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ను నిర్మించారని రేవంత్ గుర్తు చేశారు. నగరంలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లు చెప్పారు. భూమిని సేకరించే విషయంలో కొంతమంది నాయకులు అక్కడ ఉన్న రైతులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము చేయనవి ఎవరూ.. చేయొద్దని వారు భావిస్తారని పేర్కొన్నారు. దానిని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రేపు ప్రపంచ పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా ఫ్యూచర్ సిటీ మారబోతుందని నొక్కి చెప్పారు.

మాతో కలిసి రండి..
2047 రాబోయే వందేళ్ల తెలంగాణ అభివృద్ధి ప్రణాళికను నిర్దేశిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నగరంలో 360 కిలోమీటర్ల మేర ఆర్.ఆర్.ఆర్ రాబోతుందని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య 11 రేడియల్ రింగ్ రోడ్లు వేయనున్నట్లు పేర్కొన్నారు. బుల్లెట్ రైలు కావాలని... కేంద్రానికి ప్రతిపాదన చేశామని తెలిపారు. హైదరాబాద్ నుంచి అమరావతికి గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బులెట్ రైలు ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిపై రాజకీయాలు చేసేవారు తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా మిగులుతారన్నారు. తాము చేసే అభివృద్ధితో కలిసిరండని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. తమతో కలిసిరావడం ఇష్టం లేకపోతే మౌనంగా ఉండండని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ'

## ప్రకటించిన తీన్మార్ మల్లన్న



**మేకార్తి దినపత్రి,హైదరాబాద్:**
తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరు ప్రకటించారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని కూడా ముద్రించారు.
కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి రోల్ పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

## నిరుద్యోగులకు సర్కార్ గుడ్ న్యూస్



ఇంటర్నెట్ డెస్క్: తెలంగాణలో నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టులకు తెలంగాణ పోలీస్ నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు మొత్తం 1,743 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. దీని ద్వారా 1,000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ (వర్క్‌మెన్) పోస్టులను భర్తీ చేయనున్నారు.
అక్టోబర్ 8వ తేదీ ఉదయం 8:00 గంటల నుంచి అక్టోబర్ 28వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే జరుగుతుంది. పూర్తి వివరాల కోసం https://www.tgprb.in/ వెబ్‌సైట్ చూడవచ్చు.

# రేవంత్‌రెడ్డి నియంత పాలన

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**మేకార్తి దినపత్రిక,హైదరాబాద్ :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు.బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సుందరయ్య విజ్ఞాన వేదికలో విద్యార్థులు రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు సర్కార్ నడపడం లేదని.. సర్కస్ నడుపుతున్నారంటూ ఎద్దేవా చేశారు. మంత్రులది ఒక మాట.. ముఖ్యమంత్రిది మరొక మాట అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సృజన్ రెడ్డికి సింగరేణిలో రూ.300కోట్ల టెండర్లు ఇచ్చారని.. గుత్తా అమిత్ రెడ్డికి కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. ఫీజ్ రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీకి డబ్బులు ఉండవని విమర్శించారు.

నాపై కోపం సిరిసిల్లపై చూపిస్తున్నారు..
రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికీ బతుకమ్మ చీరలు ఇచ్చామని గుర్తు చేశారు. కేటీఆర్‌పైన కోపం సిరిసిల్లపైన చూపిస్తున్నారని మండిపడ్డారు. ముంబై పోలీస్‌లు వచ్చి డ్రగ్స్ పట్టుకుంటే తెలంగాణ పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి పక్షంలో రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడారని ధ్వజమెత్తారు. పది నియోజకవర్గాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో అక్కడి స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్టీ మారిన వారితో రాజీనామా చేయించి ఎన్నిలకు పోవాలని సవాల్ విసిరారు. బీసీ బిల్లుతో బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ అంటూ మండిపడ్డారు.

ఫ్యూచర్ సిటీ అంటూ డ్రామాలు
ఆర్ఆర్ఆర్‌లో సౌత్ సైడ్ అలైన్‌మెంట్ మార్చారని.. సీఎం రేవంత్ బంధువులు 2,500 ఎకరాల భూములు కొన్నారన్నారు. అలైన్ మెంట్ మార్చితే ఆర్ఆర్ఆర్‌కు డబ్బులు ఇవ్వమని కేంద్రం చెప్పిందని గుర్తుచేశారు. సౌత్ సైడ్ ఆర్ఆర్ఆర్ తామే కడతామని రేవంత్ కేంద్రానికి చెప్పారని.. సౌత్ సైడ్ ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చడం వల్ల మిగతా ప్రాంతాల్లోనూ అలైన్‌మెంట్ మార్చే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి బంధువుల భూములు రేట్లు పెంచేందుకు ఆర్ఆర్ఆర్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ అంటూ రేవంత్ రెడ్డి, వారి బంధువుల డ్రామాలు ఆడుతున్నారంటూ మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కుడితిలో పడ్డ ఎలుకల్లా వారి పరిస్థితి..
పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉందంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు.ఆర్ఆర్ఆర్‌లో రేవంత్ రెడ్డి పెద్ద అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.'త్వరలో ప్రెస్ మీట్ పెడతా. ఫోర్త్ సిటీ లేదు ఏం లేదు. మొత్తం వసూళ్లే.ప్రజల అందరికీ త్వరలోనే అర్థం అవుతుందని మాజీ మంత్రి అన్నారు. తీన్మార్ మల్లన్న పార్టీపై మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చన్నారు. ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారికి అధికారం దక్కుతుందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి అసలు సెక్రటేరియట్ కు వస్తున్నారా? అని ప్రశ్నించారు కేటీఆర్. కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి పాలన నడుపుతున్నారని ఆరోపించారు. ఫీజు రియింబర్స్ మెంట్ ఇవ్వక కాలేజీలు బంద్, ఆరోగ్యశ్రీ రాక హాస్పిటల్ సేవలు బంద్, యూరియా లేక వ్యవసాయం బంద్ అంటూ వ్యాఖ్యలు చేశారు.

బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..
'మా హయాంలో గ్రూప్-1 పేపర్ లీక్ అయిందని తెలిస్తే పరీక్ష రద్దు చేశాం. నీ హయాంలో అవకతవకలు జరిగితే ఎందుకు రద్దు చేయవు. ఎవరిది నియంత పాలన. రేవంత్ రెడ్డి పాలనలో కుటుంబ పాలన లేదంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సృజన్ రెడ్డి నవ్వుతారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి మరో రెండు కాంట్రాక్టులు ఇచ్చారు. రేవంత్ రెడ్డి దోచుకోవడం ఢిల్లీకి మూటలు పంపడం' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 3 సర్వేలు చేయించిందన్నారు. మూడ సర్వేల్లోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని రిపోర్ట్ వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ చేయి గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని కేటీఆర్ హితవుపలికారు.

# భారత్ తలవంచదు

## కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్



మేకార్తి దినపత్రిక,హైదరాబాద్, సెప్టెంబర్ 17:
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ (%ఖఅఙశీఅ వీఱఅఱరవతీ ఋఱఅఘ్షస్త్ర ాఱఅస్త్రష్ట్ర%) పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ ఈరోజును విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు. ఇది భారత చరిత్రలో సువర్ణ అధ్యాయమన్నారు. 1947లో భారత దేశం స్వాతంత్ర్యం పొందిన సమయంలో వివిధ రాజ్యాలు ఉండేవని, వాటివల్ల భారతదేశ ఐఖ్యత్వం ఇబ్బందికరంగా ఉండేదని గుర్తుచేశారు. అఖండ భారత్ నినాదంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందుకు వెళ్ళారని కేంద్ర మంత్రి తెలిపారు.
సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహసంతోనే ఆనాడు భారత్ బలంగా నిలబడిందని చెప్పుకొచ్చారు. మహాత్మా గాంధీ కూడా సర్దార్ పటేల్ నిర్ణయాలను మెచ్చుకున్నారన్నారు. నిజాం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని.. ఆపరేషన్ పోలో పేరుతో సర్దార్ పటేల్ నిజాంను ఓడించారని వెల్లడించారు. ఆపరేషన్ పోలో రజాకార్ల ఆగడాలను అరికట్టడానికి సర్దార్ పటేల్ తీసుకున్న నిర్ణయమని తెలిపారు. తుష్టీకరణ రాజకీయాల కోసం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని విమర్శించారు. గ్రామాల్లో ఆడవారి పట్ల ఆగడాలు పెరిగిపోయాయని, అశాంతి నెలకొందని రాజ్‌నాథ్ అన్నారు.
హిందువులే టార్గెట్‌గా రజాకార్లు అత్యాచారాలు, హత్యలు చేశారన్నారు. పహల్గాంలో కూడా రజాకార్ల తరహాలో హత్య చేశారని.. ఆపరేషన్ సింధూర్ పేరుతో వారికి తగిన బుద్ధి చెప్పామన్నారు. నిజాం భారత్‌కు మాత్రమే వ్యతిరేకం కాదని.. భారత ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకమని అన్నారు. ఇప్పటికీ దేశంలో రాజాకార్లు ఉన్నారని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ధర్మం పేరుతో దేశంలో విచ్చిన్నం సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారతదేశం ఏ శక్తీ ముందు తలదించలేదని.. భవిష్యత్తులో తలదించబోదని స్పష్టం చేశారు.
ఆనాడు సర్దార్ పటేల్ అఖండ భారత్ కోసం ప్రయత్నం చేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. సర్దార్ పటేల్ కలలను సాకారం చేసింది ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వమే అని వెల్లడించారు. మోదీ తీసుకున్న నిర్ణయాలతో భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో నాలుగవ స్థానంలో నిలిచిందని.. త్వరలోనే మూడో స్థానంలోకి రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్‌లో మన సైన్యం శత్రువులను మతం అడిగి చంపలేదన్నారు. జైషే మహమ్మద్ లీడర్ మసూద్ అజార్ కుటుంబాన్ని ముక్కలు ముక్కలు చేసి చంపింది భారత సైన్యం అని ఆ సంస్థకు చెందిన వారే ప్రకటించారన్నారు.
మంచి మాటలతో మాటవినక పోతే వారికి అర్థమయ్యే భాషలో సమాధానం చెబుతుందని ఆపరేషన్ సింధూర్‌తో చూపించామన్నారు.నేటి భారత్ పూర్తిగా మారిపోయిందని.. ఆపరేషన్ సింధూర్ ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణని తెలిపారు.ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదన్నారు. భారత దేశం ఎవరి డిక్టేషన్ వినదని.సొంతంగా స్క్రిప్ట్ రాసుకుని అమలు చేస్తుందని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# హైడ్రాకు షాక్



మేకార్తి దినపత్రిక,హైదరాబాద్: హైడ్రాకు డిజాస్టర్ టీం భారీ షాక్ ఇచ్చింది. బుధవారం హైడ్రా కార్యాలయం ముందు డీఆర్ఎఫ్ బృందాలు మెరుపు ధర్నాకు దిగాయి.జీతాలు తగ్గించారంటూ హైడ్రా తీరుకు నిరసనగా డీఆర్ఎఫ్ బృందాలు ధర్నా చేపట్టాయి.జీతంలో ఐదు వేలు కట్ చేశారని ఆందోళనకు దిగారు. రాత్రి పగలు అన్ని పనులు చేయించుకుని ఇలా చేయడంపై డీఆర్ఎఫ్ టీమ్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.డిజాస్టర్ టీం విధులు బహిష్కరించడంతో మాన్సూన్ సర్వీసులపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో జీహెచ్ఎంసీ అండర్లో ఈవీడీఎంలో డీఆర్ఎఫ్ సిబ్బంది పనిచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హైడ్రాలో డీఆర్ఎఫ్‌లో దాదాపు 1100 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై అందరికీ ఒకేలా అందేలారాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకువచ్చింది.

# డివిజన్ బెంచ్‌లో సవాల్..




మేకార్తి దినపత్రిక,హైదరాబాద్:
తెలంగాణలో గ్రూప్-1 రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షల ప్రక్రియ కీలక మలుపు తిరిగింది. హైకోర్టు సింగిల్ బెంచ్ జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సెప్టెంబర్ 9, 2025న ఇచ్చిన తీర్పులో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ తీర్పు పరీక్షా ప్రక్రియలో అనేక సమస్యలను ఎత్తి చూపింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ు+ూాజ%) ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది.

డివిజన్ బెంచ్‌లో సవాల్..
సింగిల్ బెంచ్ తీర్పును %ు+ూాజ% సీరియస్‌గా తీసుకుంది. ఈ తీర్పు పరీక్షా ప్రక్రియను మరింత ఆలస్యం చేస్తుందని, అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని %ు+ూాజ% వాదిస్తోంది. దీంతో, ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేసింది. ఈ అప్పీల్లో బోర్డు తమ వాదనలను బలంగా వినిపించే అవకాశం ఉంది. పరీక్షా ప్రక్రియలో పారదర్శకత, న్యాయబద్ధతను కాపాడేందుకు తాము అన్ని చర్యలు తీసుకున్నామని %ు+ూాజ% చెబుతోంది.

అభ్యర్థుల పరిస్థితి..
ఈ చట్టపరమైన పోరాటం గ్రూప్-1 అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తోంది. రీ వాల్యుయేషన్ లేదా రీ-ఎగ్జామ్ నిర్ణయం వారి భవిష్యత్తుపై ప్రభావం చూపవచ్చు. డివిజన్ బెంచ్ తీర్పు ఈ వివాదానికి ముగింపు పలుకుతుందని అభ్యర్థులు ఆశిస్తున్నారు. డివిజన్ బెంచ్ తీర్పు గ్రూప్-1 పరీక్షా ప్రక్రియ భవిష్యత్తును నిర్ణయించనుంది. %ు+ూాజ% వాదనలను కోర్టు ఎలా పరిగణిస్తుంది. అభ్యర్థులకు న్యాయం జరుగుతుందా, లేదా? అనేది కీలకంగా మారింది.

మేకార్తి దినపత్రిక PRGI NO: TGTEL/25/A2356
18- 09 -2025 గురువారం
WWW.MEKARTI DINAPATRIKA.COM

# జ్యోతిష్మతి విద్యసంస్థలపై ప్రత్యేక అధికారిని

## నియమించి విచారణ చేపట్టాలి




మేకార్తి దినపత్రిక కరీంనగర్ కరీంనగర్

ఫ్రి సీటు వచ్చిన విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసిన యజమాన్యం పై చర్య తీసుకొని విద్యార్థులకు డబ్బులు వాపస్ ఇప్పించాలి. యాజమాన్యంపై విచారణ చేపట్టిన తర్వాతనే ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు చెల్లించాలని.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)

రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జ్యోతిష్మతి విద్యా సంస్థలపై యజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టి నిజమైన నిరుపేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్. స్కాలర్షిప్ల నిధులు చెల్లించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

ఫ్రీ సీటు వచ్చిన విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసి మానసికంగా ఇబ్బందులకు గురి చేసిన యజమాన్యంపై చర్యలు చేపట్టీ. జ్యోతిష్మతి విద్యాసంస్థలు ప్రభుత్వానికి నిబంధనకు వ్యతిరేకంగా నడుస్తున్నాయని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ జగతిష్మతి విద్యా సంస్థకు కేటాయించిన డబ్బులను నిలిపివేసి విచారణ చేపట్టి అసలైన విద్యార్థులు ఉంటేనే కాలేజీకి డబ్బులు చెల్లించాలి అని లేకుంటే విద్యా సంస్థలను మొత్తం సీజ్ చేసి యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయలు ఫీజు రీయింబర్స్ మెంట్ .స్కాలర్షిప్ ల పేరుతో జ్యోతిష్మతి విద్య సంస్థల యజమాన్యం ఆక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు తీసుకుంటుందని మండిపడ్డారు. జ్యోతిష్మతి విద్య సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎలాంటి విద్య అర్హత లేకుండా అర్హతలు లేని ఉద్యోగులను నియమించుకున్నారని కాలేజీలను నడిపిస్తున్నారు.

జ్యోతిష్మతి విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థుల నుండి లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జ్యోతిష్మతి విద్యాసంస్థలపై విచారణ చేపట్టి జ్యోతిష్మతి యజమానిపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలని మరియు కాలేజీలను సీజ్ చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జ్యోతిష్మతి విద్యాసంస్థలపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టి ప్రభుత్వం నుండి భారీగా కోట్లాది రూపాయలను స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ పేరుతో డబ్బులు ప్రభుత్వం నుండి తీసుకున్న డబ్బులను రికవరీ చేయించాలని కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు...

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్

ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినా కూడా ఆనాటి హైదరాబాద్ సంస్థానం నిజాం గుప్పిట్లో ఉంచుకొని తెలంగాణ ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు అన్నారు

నిజాం సంస్థానంలో ఉన్న ప్రైవేటు ఆర్మీ రజాకారులను వారి ఆగడాలను తెలంగాణ ప్రజలు సహించలేక ఎదురుతిరిగి ఎందరో అమరులైనారు వారందరికీ ఇవే మా నివాళులు అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు చూపుతో ఆలోచించి ఆర్మీని రంగంలోకి దింపి నిజాం నవాబుకు అల్టిమేట్ జారీ చేశారు అప్పుడు చేసేదేమీ లేక భారత ప్రభుత్వానికి లొంగిపోయిన సందర్భంలో తెలంగాణకు స్వాతంత్రం వచ్చింది అన్నారుఆ సందర్భంగా ఈ రోజును అమరులైన తెలంగాణ బిడ్డలను తలుచుకుంటూ ఏ హక్కుల కోసం అయితే తెలంగాణ సాధించుకున్నాము వాటిని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నెరవేర్చగలదు అని ప్రజలు నమ్మినారు అదే విధంగా ఈ ప్రజా పాలన ద్వారా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు, అమరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం శ్రమిస్తున్నారు అన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా నాయకులు విద్యార్థి విభాగం నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గిఫ్ట్ కానుకగా ఉచిత సైకిళ్లు పంపిణీ




మేకార్తి దినపత్రిక సెప్టెంబర్

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీలో భాగంగా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో పంచడం జరిగింది

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్

ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ ఏం సి డైరెక్టర్ సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి నిజం రాజులు తెలంగాణ ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల మల్లగౌడ్, కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కదిరే భూమయ్య రాములు గౌడ్ కారోబార్ స్వామి వేను తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విమోచన దినోత్సవం



**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 17**
**చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

చేర్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వద్దకొండ సంజీవులు గౌడ్ మరియు పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్రా మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, మన్నె సత్య వర్ధన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు పంగ సిద్ధి లింగం, కాలకుంట మనీష్, నాయకులు కుర్రారం బాల నరసయ్య, మడికొండ శ్రీనివాసరావు, ఆవుశ్వేర్ల నర్సింలు, బింగి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, పట్టణ కార్యదర్శి వెలుగుల వినయ్ కుమార్, నాయకులు కొట్టే చంద్రమౌళి, సయ్యద్ షాదుల్లా, ఆకుల శివయ్య, బిట్ల వెంకటేశం, బీజేవైఎం మండల అధ్యక్షులు యాసరేణి లక్ష్మీపతి, బూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, చల్ల బాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గుంటి రాములు, నిమ్మ లక్ష్మారెడ్డి, చిన్నమల్ల రాజు, ఆకుల దినేష్, గుడ్ల అంజయ్య, ఖాతా నాగరాజు,ముస్త్యాల శ్రీనివాస్, ముష్మీర్ రాజు, మారబోయిన మహేష్,రమేష్,జి.సత్యం పాల్గొన్నారు.

## ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ

# సాయుధ పోరాటం గొప్పది



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజా పాలన తెచ్చుకున్నామన్నారు.

సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం పబ్లిక్ గార్డెన్స్‌లోని గన్ పార్క్‌లో అమర వీరులకు సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన రోజు అని గుర్తు చేశారు. బానిస సంకెళ్లు తెంచడానికి అమరులైన వారికి ఆయన ఈ సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు.

సామాజిక న్యాయం, ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్వేచ్ఛ, సమానత్వంలో తెలంగాణ రోల్‌మోడల్ అని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి అవకాశా లు అందుకోవాలంటే విద్యే మార్గమమని ఆయన తెలిపారు. గొప్ప లక్ష్యాలతో యంగ్ ఇండియా స్కూల్స్‌కి శ్రీకారం చుట్టామని వివరించారు.

భవిష్యత్ తెలంగాణ కోసం విద్యపై భారీ పెట్టుబడి పెట్టామన్నారు. విద్యతో పాటు క్రీడలకు సైతం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. మహిళలకు పెద్ద పీట వేస్తూ కోటి మందిని కోటీశ్వరులుగా చేస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# మౌలిక వసతులు కల్పించాలి



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్**
**ఇల్లంతకుంట ప్రతినిధి**

ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో నీరు నిలిచి ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. ఈ కాలనీలో సీ సీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో కావలసిన అన్ని వసతులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటన లో ఎంపీడీఓ శశికళ, శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

# తెలంగాణ విమోచన దినం



మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 17
మద్దూర్ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

తెలంగాణ విమోచన దినం సందర్భంగా ఆ నాటి నైజం రజాకార్ల తో విరోచిత పోరాటం చేసి అమరులైన వీరబైరాన్ పల్లి అమరవీరులను స్మరించుకుంటు వారికి ఘనంగా నివాళులు అర్పించిన,బిబీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జనగాం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మాజీ ఎమ్మెల్సీ రాజ లింగం మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి జనగాం నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న చారి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి ధూళి మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు గౌడ్ చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మాజీ మండల అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ మరియు జిల్లా నాయకులు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు యూత్ నాయకులు మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ సభ్యులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రదినిధులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి





**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ఇల్లంతకుంట ప్రతినిధి**

ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సౌల్లా క్రాంతికుమార్ అధ్యక్షతన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బిజెపి మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపి,మహేశ్వరీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, ఏళ్ల గిరి,చిట్టినేని శ్రీనివాస్ రావు,బాధ నరేష్,జిల్లెల్ల మల్లేశం,మీస శంకర్,పప్పుల శ్రీకాంత్, దీటి సత్యం,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్,గుండవేణి తిరుపతి, బెదుర ప్రశాంత్,వరి వెంకటేష్,కమిటీకారి పద్మ,కనకయ్య, ఒరగంటి సత్యం, బుర్ర శ్రీనివాస్,రమేష్, శివ, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్వాములు శబరిమలై పాదయాత్ర



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ స్వామి మాలలు వేసుసుకున
స్వాములు శబరిమలై పాదయాత్ర వెళ్లిన భక్తులకు ఈ రోజు
పోతుగల్ వాసి తన్నీరు తిరుపతి రావు కుమారుడు తన్నీరు శ్రీనివాస్
హైదరాబాద్‌లో బిజినెస్ మ్యాన్ స్వాములకు అన్న భిక్ష చేశారు
తన్నీరు శ్రీనివాస్ కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీసులు
ఎల్లవేళలా ఉండలని కోరుకుందాం

# జాతీయం

## కొంతమందినైనా జైలుకు



మేకార్తి దినపత్రిక,న్యూఢిల్లీ: పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు.
పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో సీజేఐ అసహనం వ్యక్తం చేశారు. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

## బెయిల్ రద్దు



మేకార్తి దినపత్రిక,న్యూఢిల్లీ: గ్యాంగ్‌స్టర్ చోటారాజన్‌కు 2001 జయశెట్టి హత్య కేసులో ముంబై హైకోర్టు ఇచ్చిన బెయిలును సుప్రీంకోర్టు బుధవారంనాడు రద్దు చేస్తూ కీలక తీర్పు చెప్పింది. హొటల్ వ్యాపారి జయశెట్టి హత్యకు సంబంధించిన కేసులో గత ఏడాది మేలో ప్రత్యేక కోర్టు చోటా రాజన్‌ను దోషిగా నిర్ధారించింది. జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును ముంబై హైకోర్టులో చోటారాజన్ సవాలు చేశారు. 2024 అక్టోబర్ 23న ముంబై హైకోర్టు చోటారాజన్ విధించిన శిక్షను సస్పెండ్ చేస్తూ బెయిలు మంజూరు చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని సీబీఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది.
న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన డివిజన్ బెంచ్ దీనిపై విచారణ జరిపింది. 'చోటారాజన్ నాలుగు కేసుల్లో దోషిగా ఉన్నప్పుడు అలాంటి వ్యక్తికి విధించిన జైలుశిక్షను ఏ విధంగా రద్దు చేస్తారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. హైకోర్టు ఉత్తర్వును రద్దు చేసింది.

డిఫెన్స్ వాదనలను తోసిపుచ్చిన సుప్రీం

చోటారాజన్‌పై ఉన్న 71 కేసుల్లో 47 కేసుల్లో సీబీఐ దగ్గర ఎలాంటి సాక్ష్యాలు లేవని రాజన్ తరఫు న్యాయవాది వాదించారు. అయితే ఆయన వాదనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఇతర కేసుల్లో ఇప్పటికే జీవిత ఖైదు పడినందున తిరిగి అతను లొంగిపోవాల్సిన అవసరం లేదని పేర్కొంది.

హత్యకు ముందు బెదిరింపులు

ప్రాసిక్యూషన్ వాదన ప్రకారం, దక్షిణ ముంబైలోని గోల్డెన్ క్రౌన్ హొటల్ యజమాని జయశెట్టికి చోటారాజన్ ముఠా నుంచి బలవంతపు వసూళ్ల బెదిరింపులు వచ్చాయి. శెట్టికి పోలీసు రక్షణ కల్పించినప్పటికీ అతని హత్యకు రెండు నెలల ముందు భద్రతను ఉపసంహరించారు. రూ. 50,000 ఇవ్వాలన్న చోటారాజన్ గ్యాంగ్ డిమాండ్‌ను కాదన్నందుకు 2001 మే 4న జయశెట్టిని అతని కార్యాలయం వెలుపల ఇద్దరు ముఠా సభ్యులు కాల్చిచంపారు. 2024 మేలో ముంబైలోని ప్రత్యేక ఎంసీఓసీఏ కోర్టు చోటారాజన్‌కు జీవిత ఖైదు, రూ. 1,00,000 జరిమానా విధించింది.

## సినిమా స్టైల్లో దోపిడీ

సినిమాల్లో చూసినట్టు బ్యాంకులోకి ప్రవేశించి, తుపాకీతో సిబ్బందిని బెదిరించి నోట్లను ఎత్తుకెళ్లే దృశ్యాలు చూసి కేవలం సినిమాలోనే జరుగుతుందులే అనుకుంటాం. కానీ అలాంటి ఘటన నిజంగా కర్ణాటకలోని విజయపుర జిల్లాలో జరిగింది. ఒక బ్యాంక్‌లో దోపిడీదారులు ఏకంగా తుపాకీతో వచ్చి, చుట్టుపక్కలున్నవారిని భయభ్రాంతులకు గురిచేసి, సెకన్ల వ్యవధిలో కోట్ల రూపాయలు ఎత్తుకెళ్లారు. ఇది కేవలం స్క్రీన్‌పైనే కాదు, నిజంగా చోటుచేసుకుంది.
కర్ణాటక విజయపుర జిల్లాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో ఈ ఘటన జరిగింది. సెప్టెంబర్ 16న మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు విజయపుర జిల్లాలోని చద్చన్ టౌన్‌లో ఉన్న %వాదీ×% బ్రాంచ్‌లోకి ముగ్గురు మాస్కులు ధరించిన వ్యక్తులు వచ్చారు. వాళ్లు మిలిటరీ యూనిఫామ్‌లో ఉన్నారు. చేతిలో దేశీ తుపాకులు, కత్తులు ఉన్నాయి. వాళ్లు బ్యాంకులోకి వచ్చినప్పుడు కరెంట్ అకౌంట్ ఓపెన్ చేయాలని చెప్పి స్టాఫ్‌ను కన్ఫ్యూజ్ చేశారు.
ఆ తర్వాత అక్కడ ఉన్న బ్యాంక్ మేనేజర్, క్యాషియర్, ఇతర సిబ్బందిని కత్తులు, తుపాకులతో బెదిరించి, వాళ్ల చేతులు, కాళ్లు కట్టేశారు. అంతటితో ఆగలేదు. వారిని బాత్‌రూమ్‌లో బంధించి నగదు, బంగారం తీసి ఇవ్వండి, లేకపోతే చంపేస్తామని బెదిరించారు. చివరికి, దాదాపు రూ. 1 కోటి నగదు, 20 కిలోల బంగారం దోచుకుని, సుజుకి %జువాూ% వాహనంలో మహారాష్ట్రలోని పండరిపూర్ వైపు పరారయ్యారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు బ్యాంకుకు చేరుకున్నారు. దొంగలను పట్టుకోవడానికి పూర్తి స్థాయిలో ఆపరేషన్ మొదలుపెట్టామని విజయపుర సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లక్ష్మణ్ తెలిపారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నామన్నారు. దీనిపై బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## మోదీజీ ఆదుకోండి



మేకార్తి దినపత్రిక,న్యూఢిల్లీ: వరదలతో తీవ్ర సంక్షోభంలో పడిన పంజాబ్ (%ూబఅయిఱఎ%)కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 1,600 కోట్ల సాయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ (%=ుష్ట్రబశ్రీ +ుఅఎష్ట్రఅ%) పెదవి విరిచారు. కేంద్రం ప్రకటించిన అరకొర సాయంతో పంజాబ్ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అకాల వర్షాలతో పంజాబ్ విపరీతంగా నష్టపోయిందని, 4 లక్షల ఎకరాలకు పైగా వరిపంటకు నష్టం జరిగిందని, 10 లక్షలకు పైగా జంతువులు చనిపోయాయని తెలిపారు. అలాగే లక్షలాది మంది అణగారిన వర్గాల వారు ఇళ్లను కోల్పోయారని, వరదలతో భూములు సాగుకు పనికిరాకుండా పోయాయని అన్నారు. వర్షాల వల్ల పంజాబ్‌లో రూ. 20,000 కోట్ల మేరకు నష్టం జరిగిందన్నారు. ఆ మొత్తాన్ని కేంద్రం ఇవ్వాలని కోరారు. పరిస్థితి ఇలా ఉంటే కేంద్రం కేవలం రూ. 1,600 కోట్ల ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ మేరకు పంజాబ్ వరదలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 'సంక్షోభం పెద్దది అయినప్పుడు స్పందన కూడా అంతకంటే సమర్థవంతంగా ఉండాలి' అని రాహుల్ గాంధీ ఆ లేఖలో పేర్కొన్నారు. జరిగిన నష్టంపై కేంద్రం తక్షణం పారదర్శక, కచ్చితమైన అంచనా చేపట్టాలని, సమగ్ర సహాయ పునరావాస ప్యాకేజీని ప్రకటించాలని కోరారు. వరదల కారణంగా పెద్దఎత్తున భూములు సమీప భవిష్యత్తులో సాగుకు పనికిరాకుండా పోయే పరిస్థితి ఉందని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజుకూ వేలాది ఎకరాలు వరదనీటిలో మునిగిపోయాయని, అనేక గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయని అన్నారు.
పంజాబ్‌లో ఇటీవల రాహుల్ గాంధీ పర్యటించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. బాధితుల కుటుంబాలను కలుసుకున్నారు. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న గురుదాస్‌పూర్‌లోని రైతులతో మాట్లాడారు. కాగా, పంజాబ్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని అక్కడి పరిస్థితిపై ఏరియల్ సర్వే జరిపారు. ఈనెల 9న పంజాబ్‌కు రూ. 1,600 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మోదీకి రాహుల్ లేఖ రాశారు.

## మరోసారి దర్యాప్తు జరిపించండి



మేకార్తి దినపత్రిక,న్యూఢిల్లీ: ఈ ఏడాది జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకన్లలోనే కూలిపోయిన దుర్ఘటన దేశవ్యాప్తంగా సంచలనమైంది. బోయింగ్ 787-8 విమానం కుప్పకూలిన దుర్ఘటనలో 260 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో పైలట్లలో ఒకరైన కెప్టెన్ సుమీత్ సబర్వాల్‌తో సహా విమానంలోని 241 మంది ప్రయాణికులు కూడా ఉన్నారు. కాగా, ఈ దుర్ఘటనపై తిరిగి దర్యాప్తు జరిపించాలని కెప్టెన్ సబర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ డిమాండ్ చేశారు. రిటైర్డ్ ప్రభుత్వ అధికారి అయిన 91 ఏళ్ల పుష్కరాజ్ ఈ మేరకు సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూూ×దీ%)కు లేఖ రాశారు.
ఎయిర్ క్రాఫ్ట్ (ఇన్వెస్టిగేషన్ ఆఫ్ యాక్సిడెంట్స్ అండ్ ఇన్సిడెంట్స్) నిబంధనలు-2017లోని రూల్-12 కింద లాంఛనపూర్వక దర్యాప్తు (%ఖీశీతీఝశ్రీ అఅనబఅతీఎ%) జరిపించాలని పుష్కరాజ్ సబర్వాల్ ఆ లేఖలో కోరారు. ప్రస్తుతం జరుగుతున్న విచారణ.. ముఖ్యంగా సెలక్టివ్ లీక్‌లు, ఊహాగానాలతో సాగుతోందని.. ఇది తన కుమారుడి గౌరవానికి (మరణానంతరం), అతని మానసిక పరిస్థితిపై అపోహలకు దారితీస్తోందన్నారు. ఈ పరిణామాలు తన ఆరోగ్యం, మానసిక పరిస్థితిపై, కెప్టెన్ సుమీత్ సభర్వాల్ గౌరవంపైనా ప్రతికూల ప్రభావం చూపుతున్నట్టు ఆగస్టు 29న రాసిన లేఖలో పుష్కరాజ్ పేర్కొన్నారు. తన కుమారుడు మానసిక ఒత్తిడికి గురైనట్టు, భార్యతో విడాకులు, తల్లి మరణం వంటి వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చంటూ వస్తున్న ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు.
'కెప్టెన్ సభర్వాల్ 15 ఏళ్ల క్రితం విడాకులు తీసుకున్నారు. అతని తల్లి మరణించి కూడా మూడేళ్లకు పైనే అయింది. ఆ తర్వాత కూడా ఎలాంటి ప్రమాద ఘటనలు చోటుచేసుకోకుండా 100కు పైగా విమానాలు అతను నడిపాడు' అని ఆ లేఖలో పుష్కరాజ్ తెలిపారు. కాగా, ఏఏఐబీ జూలై 12 ప్రాథమిక నివేదక విడుదల చేసింది. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి కారణంపై ఇప్పుడే ఒక ముగింపునకు రాలేమని ఆ నివేదిక పేర్కొంది. దీంతో పైలట్ తప్పిదం వల్ల కానీ, మానసిక అస్థిరత వల్ల కానీ ప్రమాదం జరిగి ఉండవచ్చనే ఊహాగానాలు వెలువడ్డాయి.

## ఉద్ధవ్ ఠాక్రే తల్లి మీనతాయి ఠాక్రే విగ్రహాన్ని

### అపవిత్రం చేసిన అగంతకులు



మేకార్తి దినపత్రిక,ముంబై: దాదర్‌లోని శివాజీ పార్క్‌లో బుధవారం నాడు తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే భార్య ఉద్ధవ్ ఠాక్రే తల్లి మీనతాయి ఠాక్రే విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అపవిత్రం చేశారు. దీంతో శివసేన (యూబీటీ) నేతలు, పార్టీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లవారుజామున విగ్రహంపై కలర్ స్ప్రే చేయడం ద్వారా విగ్రహ రూపురేఖలు మార్చేందుకు అగంతకులు ప్రయత్నించినట్టు పార్టీ స్థానిక సభ్యులు తెలిపారు. మీనాతాయి ఠాక్రే విగ్రహంపై కుంకుమ్ విసిరేందుకు ప్రయత్నించినట్టు కనిపిస్తోందని మాజీ మేయర్, యూబీటీ క్యాంప్ లీడర్ కిషోర్ పడ్నేకర్ తెలిపారు. ఉద్దేశపూర్వకంగా శివసైనికులను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందేందుకు ఎవరో ప్రయత్నించినట్టు ఉందని చెప్పారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, సమాచారం తెలిసిన వెంటనే అధికారులు హుటాహుటిన శివాజీ పార్క్ వద్దకు చేరుకుని విగ్రహాన్ని శుభ్రం చేసేందుకు చర్యలు చేపట్టినట్టు పార్టీ సీనియర్ నేతలు తెలిపారు. శివాజీ పార్క్ చుట్టుపక్కల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ముంబై పోలీసులు అదనపు బలగాలను మోహరించారు.
శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ థాక్రే, ఆ పార్టీ ఎమ్మెల్సీ మిలింద్ నార్వేకర్, పార్టీ సీనియర్ నేత దివాకర్ రౌతే, స్థానిక (మహిం నియోజకవర్గం) ఎమ్మెల్యే మహేశ్ సావంత్, ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాక్రే తదితరులు అక్కడికి చేరుకుని ఘటనను తీవ్రంగా ఖండించారు.

విచారణకు ఆదేశం

మీనతాయి ఠాక్రే విగ్రహాన్ని అపవిత్రం చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని రాష్ట్ర హోం మంత్రి యోగేష్ కదమ్ హామీ ఇచ్చారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాగా, మీనతాయి ఠాక్రే విగ్రహాన్ని అపవిత్రం చేయడం ఇదే మొదటిసారి కాదు. 2006లోనూ ఇదే తరహా ఘటన చోటుచేసుకోవడంతో ముంబైతో పాటు పలు ప్రాంతాల్లో హింసాత్మక నిరసనలు చోటుచేసుకున్నాయి.

## క్యాంపస్‌లో విక్టరీ ర్యాలీలను నిషేధించిన ఢిల్లీ హైకోర్టు

మేకార్తి దినపత్రిక,న్యూఢిల్లీ: ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ (%ణఖూఖ%) ఎన్నికల్లో విజయోత్సవ ర్యాలీలపై హైకోర్టు నిషేధం విధించింది. డీయూఎస్‌యూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసులు, డీయూ, సివిల్ అడ్మినిస్ట్రేషన్‌లను ఆదేశించింది. సంతృప్తికరమైన పద్ధతులో ఎన్నికలు జరగకుంటే ఆఫీస్ బేరర్ల విధులను నిలిపివేస్తామని హెచ్చరించింది.
ఢిల్లీ యూనర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికలు ఈనెల 18వ తేదీ గురువారంనాడు జరగనుండగా, ఫలితాలు శుక్రవారంనాడు వెలువడతాయి. డే క్లాసెస్ వారికి ఓటింగ్ ప్రక్రియ ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈవెనింగ్ క్లాసెస్ వారికి మధ్యాహ్నం 3 గంటల నుంచి ఓటింగ్ ఉంటుంది. ఆర్ఎస్ఎస్ అనుబంధ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ , కాంగ్రెస్ మద్దతిస్తున్న నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా, వామపక్షాల మద్దతున్న ఎస్ఎఫ్ఐ-ఏఐఎస్ఏ కూటమి మధ్య జరుగనుంది. డీయూఎస్‌యూ ప్రెసిడెంట్ పదవికి జోస్లిన్ నందిత చౌదరి (ఎన్ఎస్‌యూఐ), అంజలి (ఎస్ఎఫ్ఐ-ఏఐఎస్ఏ), ఆర్యామాన్ (ఏబీవీపీ) పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల్లో సుమారు 2.75 లక్షల విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నాలుగు సెంట్రల్ ప్యానల్ పోస్టులకు ఈవీఎంల ద్వారా పోలింగ్ జరుగునుండగా, కాలేజీ స్థాయి ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతోనే కొనసాగుతాయి. గత ఏడాది డీయూఎస్‌యూ ఎన్నికల్లో ఏడేళ్ల తర్వాత ఎన్ఎస్‌యూఓ తిరిగి పట్టుసాధించింది.

# అంతర్జాతీయం

## పాకిస్థాన్‌లో నకిలీ ఫుట్‌బాల్ టీం



జపాన్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు కొందరు పాకిస్థాన్ పౌరులు చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. పాకిస్థాన్ ఫుట్‌బాల్ జట్టు పేరుతో వచ్చిన 22 మంది పౌరులను జపాన్ అధికారులు వెనక్కి పంపించారు. పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ జట్టు పేరుతో 22 మంది జపాన్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించారు. వారి దగ్గర పాక్ విదేశాంగ శాఖ జారీ చేసిన నో-అబ్జెక్షన్ సర్టిఫికెట్లు కూడా ఉన్నాయి. దీంతో ఫుట్‌బాల్ టోర్నీల నిర్వాహకులకు ఎలాంటి అనుమానమూ రాలేదు. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్ విమానాశ్రయం నుంచి ఆ 22 మంది జపాన్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. విచారణ సమయంలో జపాన్ ఇమ్మిగ్రేషన్ అధికారులకు వారిపై అనుమానం వచ్చింది. దీంతో దర్యాప్తు చేయగా అసలు విషయం బయటపడింది. ఆ 22 మంది అక్రమ చొరబాటుదారులని గుర్తించిన జపాన్ అధికారులు వారిని వెనక్కి పంపించేశారు (%జీుజూఖఅ ఖఅతీజూశీతీ ఎవజూశీతీఫ్అశీఅ%). పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌కు చెందిన మాలిక్ వకాస్ అనే వ్యక్తి వీరిని అక్రమంగా జపాన్ పంపించడానికి ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది గుజ్రాన్‌వాలాలోని ఎఫ్ఐఏ అధికారులు మాలిక్ వకాస్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ 22 మందిని అక్రమంగా జపాన్ పంపించేందుకు మాలిక్ వకాస్ 'గోల్డెన్ ఫుట్‌బాల్ ట్రయల్' పేరుతో ఓ ఫుట్‌బాల్ క్లబ్‌ను ప్రారంభించాడు. జపాన్ పంపిస్తానని ఆశ చూపించి ఈ 22 మంది నుంచి మాలిక్ కోటి రూపాయలకు పైగానే వసూలు చేసినట్టు తెలుస్తోంది. జపాన్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారుల సమగ్ర దర్యాప్తు సాగిస్తున్నారు.

## చార్లీ కర్క్‌ను ఎందుకు హత్య చేశాడంటే.





వాషింగ్టన్, సెప్టెంబర్ 17: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, జాతీయవాది చార్లీ కర్క్‌ను హత్య చేసినట్లు అనుమానిస్తున్న టైలర్ రాబిన్‌సన్ విషయంలో కీలక విషయాలు బహిర్గతమవుతున్నాయి. ఈ హత్య అనంతరం టైలర్ రాబిన్‌సన్.. తన రూమ్‌మెట్‌కు ఫోన్ ద్వారా పలు సందేశాలు పంపాడు. అందులో తానే ఈ హత్య చేసినట్లు తెలిపాడని కోర్టులో దాఖలు చేసిన పత్రాల్లో పోలీసులు స్పష్టం చేశారు. టర్నింగ్ పాయింట్ యూఎస్‌ఏను చార్లీ కర్క్ స్థాపించారు. గత వారం అతడు యుటా వ్యాలీ యూనివర్సిటీలో ప్రసంగిస్తుండగా.. అతడిపై ఆగంతకుడు కాల్పులకు తెగబడ్డాడు. దీంతో చార్లీ కర్క్ మెడ భాగంలోకి ఒక బూల్లెట్ దూసుకుపోయింది.
దాంతో అతడు అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. అనంతరం చార్లీని ఆసుపత్రికి తరలించారు. అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా అనుమానితుడు టైలర్ రాబిన్‌సన్‌ను పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని యుటా కోర్టులో హాజరు పరిచారు. కానీ కర్క్‌ను రాబిన్ సన్ ఎందుకు హత్య చేశాడనేందుకు బలమైన కారణం ఏమిటన్నది ఇంకా స్పష్టం కాలేదు. అయితే టైలర్ రాబిన్ సన్ రాసుకున్న పుస్తకాన్ని మాత్రం కోర్టుకు పోలీసులు అందజేశారు.
చార్లీ కార్క్ ద్వేషం తనకు విసుగు పుట్టించిందని.. దానిని పరిష్కరించలేమని ఆ పుస్తకంలో టైలర్ రాబిన్ సన్ పేర్కొన్నారు. అయితే రాబిన్ సన్.. తన రూమ్‌లోని ట్రాన్స్‌జెండర్ యువతితో సన్నిహిత సంబంధాలు నెరుపుతున్నాడని ఆ డైరీ ద్వారా స్పష్టమవుతోంది. అదీకాక చార్లీ కర్క్‌ను హత్య చేసేందుకు రాబిన్ సన్ దాదాపు వారం రోజుల పాటు ప్రణాళికలు వేసుకున్నాడు. అతడు రాసుకున్న డైరీ ద్వారా ఈ విషయం బహిర్గతమైంది.
ఇక చార్లీ కర్క్‌ను బయటకు తీసుకువెళ్లే అవకాశం తనకు కలిగిందని... అతడిని తాను బయటకు తీసుకు వెళ్తున్నట్లు టైలర్ రాసిన ఒక లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ హత్య అనంతరం జరిగిన చాట్ సైతం కోర్టుకు పోలీసులు సమర్పించారు.
ఈ హత్య అనంతరం గత గురువారం యుటాలోని సెయింట్ జార్జ్ సమీపంలో టైలర్ రాబిన్‌సన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నివాసాన్ని సైతం పోలీసులు పరిశీలించారు. ఈ సందర్భంగా అతడి నివాసంలోని తుపాకీలను స్వాధీనం చేసుకున్నారు. ఇక అతడిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ హత్య కేసులో అతడికి బలమైన శిక్ష పడే అవకాశాలున్నాయి. మరోవైపు టైలర్.. తమ విచారణకు సహకరించడం లేదన్నారు. కానీ అతడి కుటుంబ సభ్యులతోపాటు స్నేహితులు సహకరిస్తున్నారని వివరించారు. ఈ కేసులో దర్యాప్తును ముమ్మరం చేసినట్లు సెనేట్ జ్యూడిషియరీ కమిటీకి ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ వెల్లడించారు. టైలర్ రాబిన్ సన్ ఎవరితో మాట్లాడాడు. ఎవరెవరితో చాటింగ్ చేశాడనే విషయాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కిర్క్‌పై కాల్పులు మత బృందాలపై హింసలో భాగంగా జరిగిందని భావిస్తున్నారా అంటూ అడిగిన ప్రశ్నలకు పటేల్‌పై విధంగా సమాధానం ఇచ్చారు.

## భయభ్రాంతులను చేయడం మా అభిమతం కాదు



వాషింగ్టన్, సెప్టెంబరు 15: అక్రమ వలసల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దక్షిణా కొరియా హెచ్చరికల దెబ్బకు దిగొచ్చారు. తమ దేశ కంపెనీల్లో విదేశీ ఉద్యోగులను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. వారిని భయభ్రాంతులకు గురిచేయడం తన అభిమతం కానేకాదని అన్నారు. పదిరోజుల క్రితం జార్జియాలో దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ కంపెనీ ప్లాంట్‌లో ఆ దేశ వాసులు అక్రమంగా పనిచేస్తున్నారన్న సమాచారం అందడంతో అక్కడ దాడులు నిర్వహించి.. 475 మందిని నిర్బంధించినట్లు అమెరికా అధికారులు ప్రకటించారు. వీరిలో దక్షిణ కొరియాకు చెందిన కార్మికులే ఎక్కువగా ఉన్నారు. ఆ కార్మికులను గొలుసులతో బంధించిన దృశ్యాలపై దక్షిణ కొరియాలో తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. 12న ఆ కార్మికులను అమెరికా నుంచి దక్షిణ కొరియా తమ దేశానికి తరలించుకుపోయింది. అయితే ఇది జరగడానికి ఒకరోజు ముందే తమ కార్మికుల పట్ల అమెరికా వ్యవహరించిన తీరుపై దక్షిణ కొరియా అధ్యక్షుడు లీజే మ్యూంగ్ తీవ్రంగా స్పందించారు. హ్యుందాయ్ ఫ్లాంట్‌లో దాడులు తమను దిగ్భ్రాంతికి గురిచేశాయని.. మున్ముందు తమ దేశ కంపెనీలు అమెరికాలో పెట్టుబడులు పెట్టేందుకు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ సోమవారం ట్రుత్ వేదికగా స్పందిచారు. విదేశాలకు చెందిన నిపుణులను తమ దేశ కంపెనీల్లోకి ఆహ్వానిస్తున్నామని.. సంక్లిష్టమైన చిప్స్, సెమీ కండక్టర్లు, కంప్యూటర్లు, షిప్పులు, రైళ్లు తదితర ఉత్పత్తులను ఎలా తయారు చేయాలనేది విదేశీ ఉద్యోగుల నుంచి నేర్చుకుంటాం అని పేర్కొన్నారు. ఇక టిక్‌టాక్ యాప్ యాజమాన్యంతో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటామని, దీనిపై చైనాతో ఒప్పందం జరిగిందని ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు వాణిజ్య చర్చల్లో భాగంగా స్పెయిన్‌లో చైనాతో సోమవారం సమావేశం బాగా జరిగిందని చెప్పారు. కాగా ఇటీవల డల్లాసలో భారత సంతతికి చెందిన చంద్ర నాగమల్లయ్య అనే వ్యక్తి దారుణ హత్య ఘటనను ట్రంప్ తీవ్రంగా ఖండించారు. మరోవైపు.. రష్యా నుంచి చమురు దిగుమతులపై సుంకాలు విధించాలంటూ జీ-7, నాటోకు అమెరికా పిలుపునివ్వడాన్ని తీవ్ర బెదిరింపు చర్యగా చైనా వ్యాఖ్యానించింది. అమెరికా పిలుపునకు స్పందించి సుంకాలు విధిస్తే తమ నుంచి ప్రతీకార చర్యలుంటాయని హెచ్చరించింది

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 17 సిరిసిల్ల

ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం తేదీ 09/12/2023న కొలువుదీరింది.



గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించింది.

2047 నాటికి దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ %-% 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు, ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను.

మహిళల అభ్యున్నతే ధ్యేయంగా: ఇందిరా మహిళా శక్తిలో భాగంగా డీఆర్డీఓ, మెప్మా ఆద్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జీల ద్వారా 23 ఫర్టిలైజర్ షాపులు ప్రారంభించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 7వేల 111 లక్ష్యానికి గాను ఇప్పటిదాకా 1 వెయ్యి 586 యూనిట్లను గుర్తించి 200 కోట్ల బ్యాంక్ రుణాలు ఇవ్వడం జరిగింది. శ్రీనిధి ద్వారా రూ.68 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటిదాకా రూ. 25 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. 5వేల 691 యూనిట్లు లక్ష్యం కాగా, వెయ్యి 607 యూనిట్లు గ్రౌండింగ్ చేయడం జరిగింది. చేయూత పింఛన్లు జిల్లాలో లక్ష 17 వేల 370 మంది పింఛన్ దారులకు ప్రతి నెలా రూ.25 కోట్ల 73 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుంది.

ఎస్ హెచ్ జీ మహిళలకు చీరలు: సిరిసిల్లలోని నేతన్నలకు చేతి నిండా పనితో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 64 లక్షల 70 వేల మందికి పైగా ఉన్న ఎస్ హెచ్ జీ సభ్యులకు ఏడాదికి ఉచితంగా రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాధి దొరుకుతున్నది.

సన్న బియ్యం పంపిణీ: పీడీఎస్ వ్యవస్థ పేదల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. రాష్ట్రంలో 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం అందించడం జరుగుతున్నది. లక్ష 77 వేల 851 కుటుంబాలు, 5 లక్షల 35 వేల 920 మందికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది.

నూతన రేషన్ కార్డులు: జిల్లాలో కొత్తగా 14 వేల 75 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. 30 వేల 376 మంది కుటుంబ సభ్యుల పేర్లు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో చేర్చడం జరిగింది. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది.

రైతు రుణమాఫీ: గతేడాది ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు, రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసి.. కొత్త చరిత్ర సృష్టించడం జరిగింది. "ఇందిరమ్మ రైతు భరోసా" కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించి, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగింది. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించడం జరిగింది. జిల్లాలో 393 మంది రైతుల కుటుంబాలకు 18 కోట్ల రూపాయలు బీమా కింద పంపిణీ చేశాము. రైతు భరోసా కింద లక్ష 26వేల 278 మంది రైతులకు.. 149 కోట్ల 27 లక్షల రూపాయలు పంపిణీ చేశాము. 47 వేల 977 మంది రైతులకు 381 కోట్ల 45లక్షల రుణ మాఫీ చేశాము. రాష్ట్రంలో 7 వేల 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుత ున్నది. దీని కోసం రూ.16వేల 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లించడం జరుగుతున్నది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి రూ. లక్ష 13 వేల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసింది.

ఇందిరమ్మ ఇండ్లు: తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. దీనికి రూ.22 వేల 500 కోట్లు వెచ్చించడం జరుగుతున్నది. జిల్లాలో 12 వేల 623 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 7 వేల 927 ఇండ్లు సిరిసిల్ల,వేములవాడ నియోజక వర్గాలకు మిడ్ మానేర్ ముంపు గ్రామాల ప్రజలకు 4వేల 696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మంజూరు చేసింది. 10వేల 234 ఇంటి నిర్మాణ మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేయగా,5వేల 305 గృహాలకు లబ్దిదారులు ముగ్గు పోయడం జరిగింది. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 38 కోట్లకు పైగా నేరుగా జమ చేసింది.

మహాలక్ష్మీ పథకం: ద్వారా ఆడబిడ్డలకు రూ.6 వేల790 కోట్లు ఆదా అయ్యింది. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం మొత్తంగా రూ. 46 వేల 689 కోట్లు సమకూర్చింది. జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 119 కోట్ల 50 లక్షల రూపాయల విలువైన 315 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు.



గృహజ్యోతి పథకం: ద్వారా మార్చి 2024 నుంచి ఆగస్ట్ 2025 వరకు మొత్తం 17 లక్షల 52 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 67 కోట్ల 70 లక్షల లబ్ది చేకూర్చాము. జెగ్గారావుపల్లి, పద్మనగర్, పాపయ్యపల్లి, గుండారం, తిప్పాపూర్(వేములవాడ)లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాల కోసం ఎన్.పీ.డీ.సీ.ఎల్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

వైద్యారోగ్య శాఖ : ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వైద్యారోగ్యంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేయడం జరిగింది. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచగా, డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి ఆగస్ట్ 2025 వరకు 24 వేల 154 మంది రోగులు రూ. 62 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందడం జరిగింది. జిల్లాలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటిదాకా 4వేల 795 చెక్కుల ద్వారా రూ. 16కోట్ల 85 లక్షలు, అలాగే 275 ఎల్ఓసీల ద్వారా రూ. 5 కోట్ల సాయం అందజేయడం జరిగింది.

మత్స్య శాఖ: ధర్తి అబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంపిక చేసిన రుద్రంగి, వీర్నపల్లి నుంచి గిరిజన ప్రాంతాల లబ్దిదారుల నుంచి 82 మంది దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నాయి.

ఉద్యోగాల భర్తీ: యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీ.జీ.పీ.ఎస్సీని సంస్కరించాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది. అలాగే భూ భారతి అమలులో భాగంగా జిల్లాలో అవసరమైన గ్రామ పాలన అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమించడం జరిగింది.

పోటీ పరీక్షల్లో రాణించేలా: జిల్లాలోని విద్యార్థులు జాతీయస్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధం చేసేలా 39 రెసిడెన్షియల్ విద్యాలయాల్లో అన్ అకాడమీ సంస్థ ద్వారా 25 లక్షల రూపాయలతో ఐఐటీ ఫౌండేషన్, ఐఐటీ-జేఈఈ, నీట్-యూజీ మెడికల్ ఆన్లైన్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతున్నది. మొత్తం 13 వేల 564 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు.

పనుల జాతర: జిల్లాలోని 12 మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో పనుల జాతర కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. ఉపాధి హామీ పథకం, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాల్లో రూపాయలు 7 కోట్ల 80 లక్షల విలువగల 258 పనులు చేపట్టడం జరుగుతున్నది.

చివరి ఆయకట్టుకు నీరు అందించేలా: తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడమని ప్రకటించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాబాయి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# బైరాన్ పల్లిని ప్రభుత్వం పర్యటక కేంద్రంగా

## అభివృద్ధి చేయాలనీ డిమాండ్




మేకార్తి దినపత్రిక సెప్టెంబర్16
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్ .

భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవానికే భూమి కావాలని కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా నాయకత్వంలో వీరోచిత పోరాటం చేసి భూస్వాముల నుండి 10 లక్షల ఎకరాల భూములు గుంజి భూమిలేని నిరుపేదలకు వెట్టి చాకిరికి గురవుతున్న ప్రజలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులది ఎర్రజెండాలని ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని బిజెపి మేము వారసులం అని చెప్పుకోవడం సిగ్గుచేటని, తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని వాటిని పేదలకు పంచే దమ్ముందా అని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బైరాన్ పల్లి బురుజు వద్ద బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభ సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం పాలనకు వ్యతిరేకంగా రజాకార్లు, భూస్వాములు, దేశముకులకు వ్యతిరేకంగా ప్రజలకు అండగా ప్రాణాలను త్యాగం చేసి కమ్యూనిస్టులు పోరాడారని వెట్టి చాకిరిని మట్టుపెట్టారని ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించారని, అన్ని వర్గాల ప్రజలను ఐక్య చేసి కుల మతాలకు అతీతంగా నడిపిన గొప్ప వర్గ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. బైరాన్ పల్లి చరిత్ర వీరోచితమైన పోరాటాల చరిత్రని ఒకేరోజు 96 మందిని బురుజు వద్ద,కూటిగల్ గ్రామంలో 22 మందిని ఒకే రోజు రజాకార్లు గ్రామాల మీద దాడి చేసి కాల్చి చంపారని ఊచకోత కోశారని అయినా ప్రాణాలకు విరవకుండా ప్రజలకు అండగా నిలబడి ఎర్రజెండా పట్టుకుని పోరాటం చేశారని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో ప్రాణాలర్పించిన త్యాగాల చరిత్ర ఉందన్నారు. ఈ పోరాటం కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఐక్యం చేసిందని కానీ బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని దొంగ నాటకాలు ఆడుతున్నారని ఇలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఈ పోరాటంతో ఏమిటి సంబంధమని ఈ పోరాటంలో వారి పాత్ర ఏమిటని ఎలా ఎర్రజెండా నాయకత్వంలో సాగిన పోరాటాన్ని వక్రీకరిస్తారని చరిత్ర చెరిపేస్తే చెదిరిపోదని ఇలాంటి వారికి పోరాటాల ద్వారానే బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులమైన కమ్యూనిస్టులుగా నాటి నుంచి నేటి వరకు అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడుతుంది కేవలం ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. బైరాన్ పల్లి అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో పేదలకు భూములు పంచాలని పోరాటం సాగుతుందని ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మికులు రైతులు కూలీలు వృత్తిదారులు మహిళలు గిరిజనులు మైనార్టీలు విద్యార్థి యువజనుల అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయడం లేదని మహిళలకు 2500 రూపాయలు, పెన్షన్లు పెంచుతామని, పేదలకు భూములు పంచుతామని, అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, చాలా హామీలు ఇచ్చారని ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బైరాన్ పల్లి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అర్హులైన పోరాటయోధులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బైరాన్ పెల్లి గ్రామంలో అర్హులుగా ఉండి లిస్టులు ఇచ్చినా కూడా ప్రభుత్వం పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని అమరుల ఆశయాలు నెరవేర్చే విధంగా తెలంగాణలో ప్రజారాజ్యం స్థాపించే వరకు అలుపెరగని ఉద్యమాలు చేస్తామని అమరుల ఆశయాలను సాధిస్తామని అందుకు ప్రజలు పోరాటాలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుత రవీందర్, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొద్దుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అత్తిని శారద, జాలిగపూ శిరీష, అమ్ముల బాల నరసయ్య, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, బైరాన్ పల్లి గ్రామ నాయకులు భూషణ పోయిన రాజు, సంపత్, కుమారస్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 17

రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి తెలంగాణ బిడ్డలు అడుగుపెట్టిన రోజు ఇది. కొంతమంది దీనిని విమోచనమని, విలీనం అని అన్నా, వేలాది మంది ఆనాటి రాచరిక వ్యవస్థపై పోరాటం చేసి ప్రాణాలు అర్పించారు. ఆనాటి పోరాట యోధులకు, అమరవీరులందరికీ మా పార్టీ తరపున శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నాం. తెలంగాణ అంటేనే త్యాగాల గడ్డ, పోరాటాల అడ్డ. ఆనాటి సాయుధ రైతాంగ పోరాటం నుంచి మొదలుకొని 1969 తెలంగాణ ఉద్యమం ఆ తర్వాత జరిగిన కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమం అన్నింటినీ తెలంగాణ చూసింది. చాకలి ఐలమ్మ, షేక్ బందగి,రావి నారాయణరెడ్డి వంటిఅద్భుతమైన అమరవీరులను ఈ తెలంగాణ కన్నది. తెలంగాణలో మరోసారి సంక్షేమ,అభివృద్ధి రాజ్యం రావాలని,నియం తృత్వ పోకడలు లేని ప్రజాస్వామిక రాజ్యం రావాలని కేసీఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటాం.గ్రూప్-1 విద్యార్థులు తమకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆకాంక్షలు వ్యక్తపరచుకోవడానికి రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వంతో దాడి చేసింది. ఒకవైపు రైతన్నలు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఒలింపిక్స్ గురించి మాట్లాడుతున్నది. ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పైన భారత రాష్ట్ర సమితి పోరాడుతూనే ఉంటుంది. ఈ రోజును సమైక్య దినోత్సవంగా జరుపుకుందాం.ఆనాటి పోరాట యోధుల త్యాగాలసాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది.

# దళిత జర్నలిస్టుల రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 17
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్

ఈ నెల 19వ తేదిన హైద్రాబాద్ లో నిర్వహించ తలపెట్టిన దళిత జర్నలిస్టుల రాష్ట్ర మహాసభల పోస్టర్ ను చేర్యాల బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఆరెళ్ళ వీరమల్లయ్య మరియు దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ ఆద్వర్యంలో ఆవిష్కరించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది భూమిగారి మనోహం ,బూర్గు యాదగిరి గౌడ్,న్యాయ వాదులు గుస్క వెంకటేశం పొన్నం సురేష్ పాల్గొన్నారు.

# ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ తప్పనిసరి



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

ప్రతి సంస్థ లోపల "ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ" ని ఏర్పాటు చేయడం తప్పనిసరి అని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ప్రధాన శాఖలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ 'పని సమయాల్లో మహిళలపై లైంగిక వేధింపులు లేకుండా ఉండేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పనివేళ మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కారం చట్టం-2013" గురించి వివరించారు..

ఈ సదస్సులో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సూరజ్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ.తంగళ్ళపల్లి వెంకటి, గవర్నమెంట్ ప్లీడర్ శ్రీ.కళ్యాణ్ చక్రవర్తి, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.చింతోజు భాస్కర్, కోశాధికారి శ్రీ.వీఎం. రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

# యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ -17
సిరిసిల్ల ప్రతినిధి

బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బీసీ కుల సంఘాల నాయకులు జిల్లా అధికారులు సిబ్బందితో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వల న చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతో, భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలో పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు గా ఉన్నారని మన భవిష్యత్తు తరాలు వారు ఇలాంటి మహనీయుల గురించి తెలుసుకో వాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సౌజన్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Pri- ted at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com